# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 23.09.2025 | 24 క్యారెట్లు 9,88.300 | కిలో వెండి 1,20,000 | 30 °C | సంపుటి:3 | సంచిక: 267

www.vishalabharati.com


## అక్రమ మద్యంపై ఎక్సైజ్‌శాఖ కొరడా



**హైదరాబాద్:** తెలంగాణకు అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ముఠాలపై ఎక్సైజ్ శాఖ దాడులు ముమ్మురం చేసింది. దసరా పండుగ సందర్భంగా కొందరు.. ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి విమానాలు, రైళ్లు, బస్సులు, ఇతరవాహనాల్లో తెలంగాణకు రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నట్టు అందిన సమాచారం మేరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షాన్ వాజ్ ఖాసీం ఈ నెల 15 నుంచి 30 వరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్టు ఎక్సైజ్‌శాఖ కమిషనర్ కార్యాలయం తెలిపింది. ఎన్‌డీపీఎల్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎస్టీఎఫ్ (స్టేట్ టాస్క్ ఫోర్స్), డీటీఎఫ్ (డ్రిస్టిక్ టాస్క్ ఫోర్స్), ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు, ఎక్సైజ్ టీమ్‌లు వారం రోజులుగా నిర్వహించిన దాడుల్లో 1704 మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.68.16 లక్షలని అధికారులు తెలిపారు. కాగా, అక్రమ మద్యం రవాణా, సారా నియంత్రణపై సిబ్బంది మరింత దృష్టి పెట్టాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం ఆదేశించారు.

---



## లైన్ క్లియర్

- సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు మరో అడుగు
- రాయ్‌పూర్‌లో ఈ సమావేశం జరిగింది
- భ్యంతరాలను పరిష్కారం లభించింది
- సుదీర్ఘంగా చర్చలు జరిగాయి
- ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌తో సమావేశం
- ఇంద్రావతి-గోదావరి లింక్ కోసం

2

“ తెలంగాణలో గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు మరో అడుగు ముందుకు పడింది. ఛత్తీస్‌గఢ్ నుంచి వస్తున్న అభ్యంతరాలను పరిష్కారం లభించింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో మాట్లాడి అనుమానాలు నివృత్తి చేశారు. దీంతో తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించింది.

---





### తెలంగాణలో మరో ఎన్నికల

# సమరం

- దసరా లోగానే ఎన్నికల షెడ్యూల్.. విడుదల చేయాలనే నిర్ణయానికి
- ప్రభుత్వం ప్రత్యేక జీవోతో.. వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు
- ఉత్తర్వులు విడుదల చేయనున్నారు.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

“ తెలంగాణలో మరో ఎన్నికల సమరానికి రంగం సిద్ధం అవుతోంది. సుదీర్ఘ కసరత్తు తరువాత దసరా లోగానే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక జీవోతోనే వెళ్లేందుకు సిద్ధమైంది. ఈ మేరకు స్థానిక ఎన్నికల్లో బీసీలకు *42* శాతం రిజర్వేషన్ల అమలుకు సంబంధించి ప్రత్యేక ఉత్తర్వులు విడుదల చేయనున్నారు. రెండు రోజుల్లోగా వాటిని ఖరారు చేసి పంపాలని జిల్లాల కలెక్టర్లకు సర్కారు ఆదేశాలిచ్చింది. దీంతో, వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు కసరత్తు జరుగుతోంది. బీసీల రిజర్వేషన్ల వ్యవహారంపై కేంద్రం ఎటూ తేల్చకపోవడంతో.. పెంచిన రిజర్వేషన్లను అమలుచేసేందుకు వీలుగా పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285(ఎ)లో చేసిన సవరణలతో జీవో జారీ చేసేందుకు సర్కారు సిద్ధమైనట్టు సమాచారం. విజయ దశమిలోగా షెడ్యూలు విడుదలకు వీలుగా.. వార్డులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్‌ల ఎన్నికకు అవసరమైన రిజర్వేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని, రెండు రోజుల్లోగా వాటిని ఖరారు చేసి పంపాలని జిల్లాల కలెక్టర్లకు సర్కారు ఆదేశాలిచ్చింది. కాగా రిజర్వేషన్‌ల ఖరారుకు అవసరమైన సమాచారం మొత్తాన్నీ ప్రభుత్వం

మిగతా 2లో

---

## జనతా గ్యారేజ్‌గా తెలంగాణ భవన్



- ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్
- రైతులకు నష్టం జరుగుతుంది
- బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది
- ఎవరికీ ఇబ్బంది ఉండదని హామీ
- కాంగ్రెస్ తీవ్ర నష్టం చేస్తోంది
- రైతుల జీవితాలను ఆగం

2

“ రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్‌తో నష్టపోతున్న రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది. అలుపెరగని పోరాటం చేస్తున్నా రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడంతో రైతులు బీఆర్ఎస్ పార్టీని సంప్రదించారు.

---

## దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

- పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

2

“ హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు.



---



## కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

- ఫోన్ ట్యాపింగ్ నిందితుల వాంజ్మూలం ఆధారంగా ఆరోపణలు
- క్షమాపణలు చెప్పడం కూడా అనవసరం

**హైదరాబాద్:** కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా పై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు మిగతా 2లో

---



### నగరంలో మరోమారు

## కుంభవృష్టి

- భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని
- భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

**హైదరాబాద్:** రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు– అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని

మిగతా 2లో

---

## ట్రంప్ నిర్ణయంతో టెక్ కంపెనీలకు భారం

- ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి ఉంటుంది



**న్యూఢిల్లీ:** అమెరికా టెక్ కంపెనీల యాజమాన్యాలు ఇకనుంచి హెచ్1బీ వీసాలపై ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి రావొచ్చని అంచా వేస్తున్నారు. వీటి ఫీజు ను భారీగా పెంచి లక్ష డాలర్లు చేయడం సంస్థలకు మోయలేని భారంగా మారే ప్రమాదం ఉంది. ఈమేరకు ఫైనాన్షియల్–టైమ్స్ ఓ కథనం వెలువరించింది. ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖాస్తులకు మాత్రమే ఇది వర్తించనుంది. అమెరికన్లను నియమించుకొనేలా కంపెనీలపై ఒత్తిడి చేయడమే లక్ష్యంగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొన్నారు. గతేడాది అన్నీకలిపి 1,41,000 హెచ్1బీ వీసాలు జారీ చేసినట్లు– అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ లెక్కలు చెబుతున్నాయి. అదేస్థాయిలో వీసాలు జారీ చేస్తే.. వాటి కోసం

మిగతా 2లో

---

## సింగరేణి కార్మికులకు బోనస్

- ముఖ్యమంత్రి రేవంత్ కీలక ప్రకటన
- సింగరేణి కార్మికులకు భారీ బోనస్
- బోనస్ గా రూ 810 కోట్లు
- ఒక్కొక్కరికి రూ 5,500
- పోరాటాలరు గుర్తు చేశారు
- రూ.2.360 కోట్లు లాభంగా తేలింది

“ ముఖ్యమంత్రి రేవంత్ కీలక ప్రకటన చేసారు. దసరా వేళ సింగరేణి కార్మికులకు భారీ బోనస్ ను ప్రకటించారు. ప్రతీ ఏటా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నారు. ఈ ఏడాది సింగరేణి సంస్థ రూ *2,360* కోట్ల లాభాలు ఆర్జించింది. అందులో కార్మికుల వాటాగా *34* శాతం బోనస్ గా రూ *810* కోట్లు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఒక్కో కార్మికుడికి దసరా కానుకగా రూ. 1,95, 610 ఇస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. అదే విధంగా కాంట్రాక్టు కార్మికుల కు ఒక్కొక్కరికి రూ 5,500 చొప్పున ఇవ్వాలని

మిగతా 2లో

---



## భారీ ఎన్‌కౌంటర్

- భద్రతా బలగాలు కాల్పులు
- ఇద్దరు నక్సల్స్ హతమయ్యారు
- ఆయుధాలను స్వాధీనం
- ఒక్కొక్కరికి రూ.40 లక్షల రివార్డు
- ఏకే 47 రైఫిల్, ఇతర ఆయుధాలు
- యుద్ధం గత 21 నెలలుగా

2

“ ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు నక్సల్స్ హతమయ్యారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అబుజ్‌మాడ్‌లో రాజు దాదా అలియాస్ కట్టా రామచంద్ర రెడ్డి, కోసా దాదా అలియాస్ కడారి సత్యనారాయణ రెడ్డిని ఎదురుకాల్పుల్లో మట్టుబెట్టారు,

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
23.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# తెలంగాణలో మరో ఎన్నికల సమరం

మొదటి పేజీ తరువాయి




జిల్లాల కలెక్టర్లకు అందించింది. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను 2024లో నిర్వహించిన కులగణన వివరాల ప్రకారం ఖరారు చేయాలని కలెక్టర్లకు సూచించింది. ఆ వివరాలన్నింటినీ కలెక్టర్లు సోమవారం నిర్వహించే సమావేశంలో క్షేత్రస్థాయి అధికారులకు అందించి రిజర్వేషన్లను ఖరారు చేయనున్నట్లు సమాచారం. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొన్ని గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసింది .తాజా వివరాల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 12,760 గ్రామపంచాయతీలు, 565 మండలాలు, 31 జిల్లాలు ఉన్నాయి. 1,12,534 మంది వార్డు సభ్యులు ఉండగా.. 5,763 ఎంపీటీసీలు, 565 మండల ప్రజా పరిషత్‌లు, 31 జిల్లా ప్రజాపరిషత్‌లు ఉన్నాయి. వీటి ప్రకారం రిజర్వేషన్‌లను ఖరారు చేయనున్నారు. ఖరారు చేసిన రిజర్వేషన్ల స్థానాల వివరాలన్నింటినీ సీల్డ్ కవర్‌లో ఉంచి, నివేదికలను మంగళవారం సాయంత్రానికల్లా ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. ఇటు అధికార పార్టీ ఎన్నికలకు ఇది సరైన సమయంగా భావిస్తోంది. రిజర్వేషన్లతో పాటుగా పథకాల అమలు తమకు కలిసి వస్తాయని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎన్నికలకు సిద్ధం కావాల్సి ఉందని.. పూర్తిగా తమకు అనుకూల ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా.. ఇదే సమయంలో ప్రభుత్వం పైన క్షేత్ర స్థాయిలో ఉన్న వ్యతిరేక పరిస్థితులు తమకు అనుకూలంగా మారుతాయని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఈ వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల ఖాయంగా కనిపిస్తోంది.

## ట్రంప్ నిర్ణయంతో టెక్ కంపెనీలకు భారం

మొదటి పేజీ తరువాయి

చెల్లించాల్సిన ఫీజు మొత్తం 14 బిలియన్ డాలర్లుగా అంచనాలు ఉన్నాయి. ఈ నిర్ణయం స్టార్టప్ సంస్థలకు శరాఘాతమేనని స్టార్టప్ ఇంక్యుబేటర్ వై కాంబినేటర్ సీఈవో గారీటాన్ వెల్లడించారు. విదేశాల్లోని టెక్ హబ్‌లకు ఇది ఓ బహుమతిగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ నిర్ణయాన్ని కోర్టుల్లో సవాలు చేసే అవకాశం ఉందని ఓ న్యాయవాది వెల్లడించారు. ఈ వీసాలపై అధికారాల పరిధిని దాటి నిర్ణయం తీసుకొన్నారని చెబుతున్నారు. ట్రంప్ ప్రకటనను న్యాయస్థానాలు అడ్డుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీసాకు అవసరమైన కనీస వేతనం పెంపు వంటి విస్తృత మార్పులపై ట్రంప్ కార్యవర్గం గురిపెట్టి ఈ ప్రకటన చేసిందన్నారు.

# లైన్ క్లియర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌తో సమావేశమయ్యారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలు నివృత్తి చేసేందుకు రాయ్‌పూర్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో ఛత్తీస్‌గఢ్‌లోని భూభాగాలు ముంపునకు గురి అవుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై రెండు ప్రభుత్వాల మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ముంపునకు గురయ్యే ప్రాంతాలకు చెల్లించే నష్టపరిహారం ఇచ్చేందుకు తెలంగాణ ఇచ్చేందుకు అంగీకరించింది. దీంతో ప్రాజెక్టుకు NOC ఇచ్చేందుకు సానుకూలంగా స్పందించినట్టు ప్రచారం జరుగుతోంది. గోదావరి నదిపై సమ్మక్క సాగర్ బ్యారేజ్ ప్రాజెక్టు సాగునీటి స్థిరీకరణ, తాగునీరు సరఫరా, విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో నిర్మించ తలపెట్టారు. ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్ద ప్రారంభించారు. ఇది ఇంద్రావతి-గోదావరి లింక్ కోసం ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టు మొదట 'కంతనపల్లి బ్యారేజ్'గా ప్రతిపాదించారు. ఇది పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్ట్‌లో భాగం 2016లో భూసేకరణ సమస్యలు నివారించేందుకు స్థానాన్ని మార్చారు. 2017 ఫిబ్రవరి 13న నిర్మాణం ప్రారంభమైంది. 2020 ఫిబ్రవరి 13న తుపాకులగూడెం బ్యారేజ్‌ను 'సమ్మక్క బ్యారేజ్'గా పేరు మార్చారు. ఇది సమ్మక్క సరలమ్మ జాతరకు సమీపంలో ఉండటం వల్ల ఈ పేరు పెట్టారు. దీని నిర్మాణ బాధ్యతను రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టింది. ఈ ప్రాజెక్టు ఏటూరునాగరం వన్యప్రాణుల అడవి సంరక్షణ ప్రాంతానికి సమీపంలో ఉంది. ఈ ప్రాజెక్టు 83 మీటర్ల ఎత్తుతో 1,132 మీటర్ల పొడవుతో 48 రేడియల్ లిఫ్ట్ గేట్లతో నిర్మించనున్నారు.



# సింగరేణి కార్మికులకు బోనస్

మొదటి పేజీ తరువాయి

నిర్ణయించారు. సింగరేణి బొగ్గులు వెలుగులు పంచుతున్నాయని.. తెలంగాణ ఏర్పాటులో సింగరేణి కార్మికుల పోరాటాన్ని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. తాము తొలుత ఇవ్వాలని భావించిన బోనస్ కంటే ఎక్కువ ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు తో సహా సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు ఒత్తిడి చేసారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు రూ 5 వేలు చొప్పున ఇవ్వగా.. ఈ ఏడాది రూ 5,500 చొప్పున ఇస్తున్నారు. దీపావళికి కూడా కార్మికులకు లాభాల్లో వాటాను పంచుతామని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో ఉద్యోగి సంక్షేమానికి సగటున రూ. 5 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. లాభాల్లో వాటాను కార్మికులకు పంచుతున్నామని చెప్పుకొచ్చారు. సింగరేణి సంస్థ రాష్ట్రప్రభుత్వానికి ఆత్మవంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సింగరేణి సంస్థ బొగ్గు గని మాత్రమే కాదు.. ఒక ఉద్యోగ గనిగా చెప్పుకొచ్చారు. సింగరేణి సంస్థలో అన్నిరకాల ఉద్యోగులు కలిసి 71 వేల మంది ఉన్నారని చెప్పారు. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. సింగరేణి లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. గత పదేళ్లు సింగరేణి సంస్థ కొత్త బ్లాక్‌లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఉందని వివరించారు. సింగరేణి సంస్థను వేలానికి దూరంగా పెట్టడం వల్ల రెండు బ్లాక్‌లు కోల్పోయిందన్నారు. ఆ రెండు బ్లాక్‌లు గత ప్రభుత్వ నేతల సన్నిహితుల చేతికి వెళ్లాయని చెప్పారు. సింగరేణి సంస్థను నష్టాల్లోకి నెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించిందని ఆరోపించారు. కీలక ఖనిజాల మైనింగ్‌లోకి సింగరేణి సంస్థ వెళ్లేలా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. సింగరేణి సంస్థ మొత్తంగా రూ.6,394 కోట్లు ఆర్జించిందని..సంస్థ విస్తరణ ఖర్చులు, ఇతర ఖర్చులు పోను రూ.2.360 కోట్లు లాభంగా తేలిందని వివరించారు.

# కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

మొదటి పేజీ తరువాయి



ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటు-ంబ సభ్యుల కోసం ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కేటీ-ఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. 2014 నుండి 2023 నవంబర్ వరకు రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని, అలాగే పెండింగ్ బిల్లులు కూడా పెరిగాయని ఆయన తెలిపారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు తన భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని ఆయన వాదించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ-ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ-ఆర్ కోరిన రూ. 10 కోట్లు- చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

# జనతా గ్యారేజ్‌గా తెలంగాణ భవన్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలతో పాటు గజ్వేల్, సంగారెడ్డి నియోజకవర్గాలకు చెందిన బాధితులు సోమవారం కేటీఆర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు పూర్తి మద్దతు ప్రకటించిన కేటీఆర్ అనంతరం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాహుల్, ప్రియాంక గాంధీ వంటి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఆర్ఆర్ఆర్‌తో ఎవరికీ ఇబ్బంది ఉండదని హామీ చెప్పి ఆ హామీల మీదనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు తీవ్ర నష్టం చేస్తోందని మండిపడ్డారు. స్థానిక కాంగ్రెస్ నేతలు గెలిచిన తర్వాత రైతులను పూర్తిగా మర్చిపోయారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో వ్యవసాయం, ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి వ్యవసాయ రంగాన్ని సుభిక్షం చేశామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. గతంలో భూసేకరణ సమస్యలు ఎదురైనప్పుడు తమ ప్రభుత్వం నేరుగా రైతులతో చర్చలు జరిపి, వారికి పునరావాసం కల్పించి, శాశ్వత పరిష్కారాలు చూపించిందని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఓఆర్ఆర్ విషయంలో.. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ విషయంలో అలైన్‌మెంట్లు మార్చి పేదల, రైతుల జీవితాలను ఆగం చేస్తోందని ఆరోపించారు. ఆర్ఆర్ఆర్ బాధితుల అంశాన్ని పార్లమెంట్, రాజ్యసభలలో బీఆర్ఎస్ ఎంపీలు లేవనెత్తుతారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. అసెంబ్లీలోనూ ఆర్ఆర్ఆర్ అంశాన్ని తీవ్రంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉండాలని.. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. శాస్త్రీయబద్ధమైన అలైన్‌మెంట్ జరిగేదాకా బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ బాధితులు తమ డిమాండ్లను సాధించుకోవడానికి ఐకమత్యం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన తీర్మానాలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని కేటీఆర్ సూచించారు. ఇలా చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పక దిగివస్తాయని సమస్య వారి దృష్టికి వెళ్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్ఆయలయం తెలంగాణ భవన్ అనేది ఇప్పుడు జనతా గ్యారేజ్ అని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. రైతులు ఎప్పుడైనా ఇక్కడికి వచ్చి న్యాయ నిపుణులను సంప్రదించవచ్చని.. సహకారం తీసుకుని సలహాలు పొందవచ్చని తెలిపారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో నల్గొండ జిల్లాకు అద్భుతమైన అభివృద్ధి కల్పించామని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అబద్ధాలను నమ్మి ఓటేసిన ప్రజలకు ఇప్పుడు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. రైతుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రకటించారు.

# భారీ ఎన్‌కౌంటర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



వీరిద్దరిపై ఒక్కొక్కరికి రూ.40 లక్షల రివార్డు ఉంది. బస్తర్ పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని అబుజ్‌మాడ్ ప్రాంతంలో భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు నక్సల్స్ హతమయ్యారు. అబుజ్‌మాడ్‌లోని మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో నక్సల్స్ ఉన్నారన్న సమాచారం మేరకు భద్రతా బలగాలు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌కు వెళ్లాయి. తనిఖీలు చేసే సెక్యూరిటీ టీంలు ఆ ప్రాంతానికి చేరుకోగానే నక్సల్స్ భద్రతా బలగాలపై కాల్పులు జరిపారని, అనంతరం భద్రతా బలగాలు కూడా ఎదురు కాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో ఇద్దరు నక్సల్స్ మృతదేహాలు, ఏకే 47 రైఫిల్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలు, ప్రచార సామాగ్రి, రోజువారీ వినియోగించే వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి.

### సోదాలు కొనసాగుతున్నాయి

హతమైన నక్సల్స్‌ను గుర్తించే పనిలో ఉన్నామని ఆయన చెప్పారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ ప్రాంతంలో సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఆపరేషన్ పూర్తయిన తర్వాత ఈ విషయంలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

### ఈ ఏడాది 249 మంది నక్సల్స్ హతం


ఈ చర్యతో ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 249 మంది నక్సల్స్ హతమయ్యారు. వీరిలో 220 మంది బస్తర్ డివిజన్‌లో (నారాయణ్‌పూర్ సహా ఏడు జిల్లాలు ఉన్నాయి) హతమవ్వగా, మరో 27 మంది రాయ్‌పూర్ డివిజన్‌లోని గరియాబంద్ జిల్లాలో హతమయ్యారు. దుర్గ్ డివిజన్‌లోని మొహ్లా-మాన్‌పూర్-అంబాగఢ్ చౌకీ జిల్లాలో మరో ఇద్దరు నక్సల్స్ హతమయ్యారు. గత నెల 11న రాష్ట్రంలోని గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) కేంద్ర కమిటీ సభ్యుడు (సీసీఎం) మోడెం బాలకృష్ణతో సహా 10 మంది నక్సల్స్ హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని పౌర హక్కుల సంఘం ప్రకటించింది. కేంద్ర కమిటీ సభ్యులు సాధారణంగా పటిష్టమైన గార్డుల రక్షణ వలయంలో ఉంటారని వీరు కనుక చనిపోయారంటే రక్షణగా నిలిచిన గార్డులు కూడా మృత్యువాత పడాలని అనుమానం వ్యక్తం చేశారు. రక్షణ వలయానికి సంబంధించిన సమాచారం పోలీసులు ప్రకటించలేదన్నారు. కనుక ఈ ఎన్కౌంటర్ కచ్చితంగా కోవర్ట్ ఆపరేషన్ లో భాగంగా జరిగినట్లుగా అర్థమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో అనైతిక యుద్ధం గత 21 నెలలుగా కొనసాగిస్తున్నారు. ఈ యుద్ధాన్ని వెంటనే నిలిపివేసి ప్రజాసమస్యల పరిష్కారం పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. "మావోయిస్టులతో వెంటనే చర్చల ప్రక్రియ చేపట్టాలి. ఇన్ ఫార్మర్ల వ్యవస్థను, కోవర్ట్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడంలో అమాయకపు ఆదివాసీలను ఉపయోగిస్తోంది. డీఆర్‌జీ దళాలు చట్ట వ్యతిరకం. ఆదివాసీల జీవితాలతో చెలగాటమాడటం కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి. దండకారణ్యంలో మోహరించిన అన్ని రకాల బలగాలను వెంటనే ఉపసంహరించాలని, ఈ ఎన్కౌంటర్‌పైన న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం." అని గడ్డం లక్ష్మణ్, ఎన్ నారాయణరావు అన్నారు.

## దమ్ముంటే బిల్డర్లు.. నాయకులు ఆక్రమణలు కూల్చండి

**మేడ్చల్:** హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పెదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టు-కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు-.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు- స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు.

# నగరంలో మరోమారు కుంభవృష్టి

మొదటి పేజీ తరువాయి



అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హైటెక్ సిటీ, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్,

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
23.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## 350 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం



**రాజేంద్రనగర్, విశాలభారతి :**

నాన్ పెయిడ్ డ్యూటీ లిక్కర్ బాటిల్స్ ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దసరా పండుగ సందర్భంగా కొందరు గోవా, హర్యానా, ఉత్తరప్రదేశ్, లక్నో తదితర ప్రాంతాల నుండి హైదరాబాద్ కి అక్రమంగా నాన్ డ్యూటీ లిక్కర్ ను తీసుకొస్తున్నారు. దింతో శంషాబాద్ ఎయిర్పోర్టులో ఎక్సైజ్ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేసి 350 బాటిల్స్ సీజ్ చేశారు. ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా మద్యం తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ ఎక్సైజ్ డీస్పీ జీవన్ కిరణ్ హెచ్చరించారు.



# తప్పుడు ఆరోపణలపై చర్యలు తీసుకోవాలి

### యువజన కాంగ్రెస్ నేతలు

**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:**

కొంతమంది వ్యక్తులు రాష్ట్ర మంత్రివర్యులు పొగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర యువత కాంగ్రెస్ అధ్య క్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఎంపీ బాల్ రామ్ నాయక్ పై తప్పుడు ఆరోపణలు చేసిన ఒదుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ యువజన నాయకులు ఎల్బీనగర్ డీసీపీ కు పిర్యాదు చేశారు.నేతలు తప్పుడు ఆరోపణలతో వ్యక్తిగత నేరం, అప్రామాణిక ప్రచారం జరగకుండా సంబంధిత అధికారులు సరైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ పిర్యాదులో రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, టి పి వై సి జనరల్ సెక్రటరీ, రాంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జున్,టి పి వై సి, ఎల్బీనగర్ అధ్యక్షుడు శివ, పెద్ద అంబర్పేట్ మునిసిపల్ అధ్యక్షుడు పాలడుగు నితిన్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి మృతి చెందిన బాలిక ఘటనపై విచారణ

### క్లినిక్ సీజ్ చేసిన అధికారులు

### ప్రభుత్వ ఆరోగ్య సేవలు వినియోగించుకోవాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరీ

**బోడుప్పల్, విశాలభారతి:**



బోడుప్పల్ ప్రాంతానికి చెందిన చిన్నారి హాసిని (వయసు 7 ఏళ్లు) గత వారం రోజులుగా జ్వరం, బలహీనతలతో బాధపడుతోంది. తల్లిదండ్రులు శ్రీ కొండరాజు, లావణ్య గారి ఆందోళనతో ఆమెను వైద్యం కోసం రిజిస్టర్ కాని ప్రైవేట్ సత్యా పాలీ క్లినిక్, అర్హత లేని వ్యక్తి చ. బాలసిద్ధులుకి చూపించారు. అక్కడ తాత్కాలికంగా ఎంటరిక్ ఫీవర్, వైరల్ హెపటైటిస్ (టైఫాయిడ్‌తో జాండీస్) అని నిర్ధారించి చికిత్స మొదలు పెట్టారు. చికిత్స సమయంలో చిన్నారికి రక్త వాంతులు రావడంతో పరిస్థితి అత్యవసరమైనా, పెద్ద ఆసుపత్రికి తీసుకెళితే ఎక్కువ ఖర్చవుతుందని చెప్పి తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించారు. అదే రోజు సాయంత్రం 5:30 గంటలకు చిన్నారి దురదృష్టవశాత్తూ మరణించింది. తరువాతి విచారణలో సత్యా పాలీ క్లినిక్ రిజిస్టర్ కాని క్లినిక్ అని, అక్కడ పీడియాట్రిక్ లేదా క్రిటికల్ కేర్ సదుపాయాలు లేవని, అలాగే అక్కడ పనిచేసిన వ్యక్తి తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌లో నమోదు పొందిన అర్హత కలిగిన వైద్యుడు కాదని తేలింది. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం కింద కూడా అనుమతి లేకపోవడంతో, 22.09.2025న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇన్‌చార్జ్ డాక్టర్ ప్రణీత్ మరియు డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎక్స్‌టెన్షన్ మీడియా ఆఫీసర్ వసంత రెడ్డి కలిసి క్లినిక్‌ను సీజ్ చేసి సీల్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సి. ఉమ గౌరి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మెద్చల్%–%మల్కాజిగిరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య సేవలు జిల్లా వ్యాప్తంగా పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ప్రజలందరూ తెలుసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలు తమకు సమీపంలోని ఆరోగ్య కేంద్రాల వివరాలను తెలుసుకోవడానికి జిల్లా కాల్ సెంటర్ నంబర్ 9492409781 కి ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని కూడా ఆమె తెలిపారు.



# చికిత్స పొందుతూ బాలిక మృతి

**మేడిపల్లి, విశాలభారతి:**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి బోడుప్పల్ కార్పొరేషన్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కేసు నమోదు పోలీసులు తెలిపిన వివరాలు సూర్యాపేట జిల్లా మోతే మండలం బురకచర్ల గ్రామం చెందిన కొండ నాగరాజు గత సంవత్సర క్రితం తన భార్య పిల్లలతో బతుకుతెరువు నిమిత్తం సరూర్ నగర్ కి వచి ఒక అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా పనిచేస్తూ ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. గత పది రోజులుగా తన పెద్ద కూతురైన కొండ హాసిని వయసు ఆరు సంవత్సరాలు జ్వరంతో బాధపడుతుండగా ఎన్ని హాస్పిటల్ కు చూపించిన తాగకపోవడంతో కొండా నాగరాజు తమ్ముడైన కొండ వీరబాబు సూచన మేరకు బోడుప్పల్ రాజీవ్ నగర్ కాలనీలో ఉన్నటువంటి సత్యాపాలి క్లినిక్ తీసుకుని రమ్మనగా , తేదీ 21.09.2025 నాడు మధ్యాహ్నం 3 గంటలకు చికిత్స కొరకు చేర్పించారు చికిత్స పొందుతూ బాలిక మృతి చెందినది. ఇదే విషయంపై కొండ నాగరాజు మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు జరిగినది. పోస్టుమార్టం రిపోర్ట్ మరియు డాక్టర్స్ రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నాగోల్‌లో వివాహిత ఆత్మహత్య

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



రెడ్డాల గ్రామానికి చెందిన మహిళ నాగోల్‌లో ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. నాగోల్ పోలీస్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం..సోంల తండాకు చెందిన బోడ రవి (40), బోడ స్వరూప (35)తో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, స్వరూపకు గ్రామానికి చెందిన బానోత్ అనిల్ కుమార్ (24)తో పరిచయం ఏర్పడి తరచూ కలవడం వల్ల భార్యాభర్తల మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఈ కారణంగా రవి పోలీసులకు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆయన పేర్కొన్నారు.ఇటీవలి కాలంలో అనిల్ తండ్రి బానోత్ కిషన్, అతని తమ్ముడు బానోత్ రెడ్డి స్వరూపను బంగారు ఆభరణాలు, మంగళసూత్రం ఇవ్వాలని ఒత్తిడి చేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే సమయంలో అనిల్ మాయమాటలు చెప్పి స్వరూపను హైదరాబాద్‌కు రప్పించాడని రవి తెలిపారు.సెప్టెంబర్ 20న ఇంటి నుంచి బయలుదేరిన స్వరూప, మరుసటి రోజు నాగోల్‌లోని బ్లైండ్స్ కాలనీలో అనిల్ అద్దె ఇంట్లో బాత్రూంలో ఉరివేసుకుని మృతిచెందింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని చూశారు.ఈ ఘటనపై రవి, తన భార్య మరణానికి బానోత్ అనిల్, బానోత్ కిషన్, బానోత్ రెడ్డి బాధ్యులని ఆరోపిస్తూ, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు.

# ఫ్లైఓవర్ నిర్మించవద్దని ఆందోళన



**తిరుమలగిరి, విశాలాభారతి:**

సోమవారం రోజున తిరుమలగిరి లో రోడ్డు విస్తరణలో భాగంగా ఫ్లై ఓవర్ పనులు జరుగుతుండగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ అక్కడికి చేరుకొని ప్రజలు , సామాజిక కార్యకర్తలు వ్యాపారస్తులు అందరూ కలిసి పనులను అడ్డుకుని అధికారులతో మాట్లాడారు. ఆయన మరియు ప్రజలు, వ్యాపారస్తులు రోడ్డు పై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా తిరుమలగిరి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా సెంటర్ లో మోత్కూరు–తొర్రూరు రోడ్డు ఫ్లై ఓవర్ నిర్మాణం ఆపాలని వ్యాపారస్తులు, చిరువ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, ప్రజలు, సామాజిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు అని అయినా అధికారులు అవేమి పట్టించుకోకుండా పనులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు, కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ సమస్యను తెలుసుకుని ఫ్లై ఓవర్ నిర్మాణం బంద్ చేయాలని అవసరమైతే రోడ్డు విస్తరణ చేపట్టి ప్రమాదాలు జరగకుండా సెంటర్ లో సర్కిల్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్ , సామాజిక తెలంగాణ మహాసభ కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న , కిరాణం షాపు అసోసియేషన్ అధ్యక్షులు గుండా భాస్కర్ , గజ్జెల రమేష్, యల్సోజు భాస్కర్ , నాని , శ్రీహరి , రచ్చ రమేష్ , కిరణ్, క్రిష్ణ , అనగందుల మల్లేష్, ఉపేందర్, వీరమ్మ , రేణుక , ఉదయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ భవనంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.



మొదటి రోజు బాలత్రిపుర సుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాల ధరించారు.ఈ ఉత్సవాలు అక్టోబరు 2వ తేది వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మొదటి రోజు బాలాత్రిపుర సుందరిదేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ ఉత్సవాలు రెండవ రోజు గాయత్రి దేవి. అన్నపూర్ణ దేవి, శ్రీ కాత్యాయినీ దేవి, మహా లక్ష్మీదేవి, లలిత త్రిపుర సుందరి దేవి, మహా చండిదేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిసాసురవమర్దిని దేవి. రాజరాజేశ్వరి దేవిగా ప్రతి రోజు అమ్మవారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. కాబట్టి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తీపెద్దలు, యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. 11 రోజులు ఆధ్యాత్మిక వాతావరణంలో కాలనీవాసులు ఉండనున్నట్లు కమ్యూనిటీ తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాలలో ముఖ్యంగా.. నవరాత్రి ఉత్సవాలలో భక్తులు ఉపవాసాలు పాటిస్తూ, శ్లోకాలను పాటిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్ర కాలంలో బతుకమ్మ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. భక్తి, ఆనందం, ఆధ్యాత్మికతతో కమ్యూనిటీ భవనం పరిసరాలు సందడిగా మారనుంది.

# రెండు విప్లవ పార్టీల విలీన సభ

### సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ లో

### సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రటిక్ రెవల్యూషనరీ వీలినం.

**మహబూబాబాద్ పట్టణం**



ప్రభుత్వ హాస్పటల్ సెంటర్లో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కవిత మాట్లాడుతూ భారతదేశంలో అనేక అసమానతలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఆకలి. పేదరికం. నిరుద్యోగం తాండ స్తుంది. దేశంలో 140 కోట్లకు పైగా ప్రజలు జీవిస్తున్నారు భారతదేశం ఒక ఈవి భిన్నమైన దేశం, దేశంలో అనేక మతాలు, కులాలు, సాంప్రదాయాలు, భాషలు, సంస్కృతులు కలిగి ఉన్నాయి . భారతదేశం లో నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవి స్తున్నారు మనది వ్యవసాయక దేశం. ఈ పోరాట కాలంలో అనేక మంది విప్లవకారులు అమరత్వం పొందారు. వీలిన సభ : తేదీ24-09-2025 బుధవారం : స్థలం: కామ్రేడ్ ఎస్.కె ముఖ్తార్ పాషా నగర్ క్రీడా మైదానం, గాంధీ సెంటర్ బయ్యారం దేశంలో పాలకులు కొనసాగిస్తున్న అక్రమాలకు, దౌర్జన్యాలకు, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రతిఘనా పోరాటాలు సాగించవలసిన అవసరం ఉంది. ఇందులో భాగంగానే నిజమైన విప్లవకారులు ఐక్యం కావలసిన అవసరం ఉన్నది అని తెలియజేస్తూ 2025 సెప్టెంబర్ 24బయ్యారం లో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల మండల, జిల్లా నాయకులు సట్ల యాకయ్యా, వీరన్న, వెంకన్న, రమ తదితరులు పాల్గొన్నారు.



### బంజారా కాలనీలో తగ్గని వరద ప్రవాహం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం ప్రభావంతో హయత్‌నగర్ పరిసర ప్రాంతాలు వరద నీటితో మునిగిపోయాయి. ముఖ్యంగా బంజారా కాలనీ, సుధీర్‌కుమార్ కాలనీ, రంగనాయకుల గుట్టతో పాటు లోతట్టు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.సోమవారం సాయంత్రం 4–5 గంటల వరకూ వరద నీటి ప్రవాహం తగ్గకపోవడంతో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యన్ డి ఆర్ ఫ్ బృందాలు బోట్ల సహాయం తీసుకుంటున్నాయి.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ,జి హెచ్ యం సి, డి ఆర్ ఫ్, యన్ డి ఆర్ ఫ్ బృందాలు ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టాయని, అయితే బాధితులకు మంచినీరు మరియు భోజన వసతి అధికారులే తక్షణం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.




# నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

### విగ్రహదాత వరికుప్పల విజయ్ భువనేశ్వరి

**మునుగోడు, విశాలభారతి:**

మండల పరిధిలోని రావిగూడెం గ్రామానికి చెందిన వరికుప్పల విజయ్ భువనేశ్వరి దంపతులు (విగ్రహదాత) కనకదుర్గ దేవి విగ్రహాన్ని గ్రామ ప్రజలకు అందించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. తొమ్మిది రోజులు జరిగే నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో.యువకులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# నంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**మునుగోడు, విశాలభారతి:**

మండలంలోని జక్కల వారి గూడెం గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. బతుకమ్మ ఉత్సవాల్లో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను తీరక్క పూలతో పేర్చి మహిళలు. పిల్లలు ఆడిపాడుతున్నారు. జక్కల వారి గూడెం లో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను. ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ తీరక పూలతో బతుకమ్మను పేర్చి కలిసి కట్టుగా పాటలు పాడుతూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలాడారు. అనంతరం చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రావుల.నాగలక్ష్మి శ్రీను జక్కల.పద్మ శ్రీను కర్నాటి.లక్ష్మి జక్కల .లక్కీ. దోటి. శ్రావణి. జక్కల.శిరీష. జక్కల. నక్షత్ర.దోటి. సత్తమ్మ. మరియు జక్కల వారిగూడెం ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం
23.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com






# అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్

**అడవిదేవులపల్లి విశాలభారతి:**

పోషణ అభియాన్ లో భాగంగా అడవిదేవులపల్లి ఎస్సీ కాలనీలోని అంగవాడి కేంద్రాలలో సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహారం తినేటప్పుడు చేతులను శుభ్రం చేసుకోవాలని మనం తినే ఆహారం పట్ల నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు.కిశోర బాలికలకు గర్భిణీలు ఐ.ఎఫ్.ఏ మత్రాలు వాడటం వలన రక్తహీనతకు గురికాకుండా కాపాడుకోవచని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రక్తహీనత రాకుండా ఉండడానికి ప్రతిరోజు పోషక విలువలు కలిగిన ఆహారాలు పండ్లు పాలు గుడ్డు ప్రతి ఇంట్లో ఆకుకూరలు కూరగాయలు పండ్ల తీసుకోవాలని తెలియజేశారు.పోషణ సక్రమంగా లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవన్నారు,పోషక విలువలు ఉండే భోజనం తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది అంగన్వాడీ సెంటర్ లలో విద్య తో పాటు 3-6 సం.ల పిల్లలకు ఒక పూట సంపూర్ణ భోజనం అందిస్తున్నారని తెలిపారు.ఆట పాటల ద్వారా విద్య ని అందించే సిలబస్ ఉంటుంది అని వివరించారు. అంగన్వాడి టీచర్ లు శోభ, రేణుక రమాదేవి, మణెమ్మ, అంగన్వాడి సిబ్బంది చంద్రకళ,గిరిజ తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**తొర్రూరు, విశాలభారతి:**

మేరా యువ భారత్ వరంగల్ ఉమ్మడి జిల్లాలు యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేరా భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరా యువ భారత్ మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు సుమారు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తి గల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను యువజన సంఘాల ప్రతులను తీసుకొని హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో మేరా యువ భారత్ కార్యాలయంలో ఈనెల 27 లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. వివరాలకు 0870-2958776 కు సంప్రదించాలని కోరారు.

## ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:**



హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సోమవారం పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ , డి ఐ హయత్‌నగర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ విద్యాసంస్థల్లో క్రమశిక్షణ, సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతీ విద్యార్థి బాధ్యత అని అన్నారు.ర్యాగింగ్‌లో పాల్గొనడం వలన ఎదురయ్యే చట్టపరమైన నిబంధనలు, శిక్షలు, పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు.

# వర్షం పడితే రాకపోకలకు బ్రేక్

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలో గుంతపల్లి నుండి మజీద్‌పూర్‌కు వెళ్లే రోడ్డు అవంతి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న వాగు వర్షాకాలంలో ఎప్పుడూ సమస్యగా మారుతోంది. భారీ వర్షాల కారణంగా వాగుపై నీరు ఉధృతంగా ప్రవహించడం వల్ల ఇరు గ్రామాల ప్రజలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ప్రజల జీవనాధార మార్గం నిలిచిపోవడం ఈ రోడ్డు గుంతపల్లి, మజీద్‌పూర్ మాత్రమే కాకుండా దండు మైలారం, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ ఉమెన్స్ కాలేజ్, మహాత్మా గాంధీ బస్ స్టాండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాలకు బస్సులు, వాహనాలు వెళ్ళే ముఖ్యమైన మార్గం. కానీ వర్షాకాలం మొదలైతే ప్రతి సారి ఈ దారిలో ప్రయాణం అసాధ్యం అవుతుంది. గ్రామ స్తులు చెబుతున్న వివరాల ప్రకారం, వాగులో నీరు అధికంగా ఉండటం వల్ల పలు సందర్భాల్లో వాహనాలు నీటిలో కొట్టు కుపోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ మార్గంలో ప్రయాణం ప్రాణాలను పణంగా పెట్టు కుని సాహసం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు పలుమార్లు అధికారులకు, ప్రజా పతినిధులకు విజ్ఞప్తి చేసినా పెద్దగా స్పందన లభించలేదని గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “ఎప్పటికైనా ఈ వాగుపై బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందా? లేక ప్రతి వర్షాకాలం ఇదే పరిస్థితి కొనసాగు తుందా” అని ప్రజలు ప్రశ్నిసు _న్నారు. గ్రామస్తుల డిమాండ్ స్పష్టంగా ఉంది - వాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణం చేయకపోతే సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండదని వారు హెచ్చరి స్తున్నారు. “ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు ప్రారంభించాలి” అని గుంతపల్లి-మజీద్‌పూర్ ప్రజలు ఒకే మాటగా కోరుతున్నారు.

# బండ్లగూడలో ఓజీ ఫేమ్ ప్రియాంక మోహన్ సందడి





## అల్లకాస్ షాపింగ్ మాల్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ ప్రసాద్ కుమార్

**రాజేంద్రనగర్, విశాల భారతి:**

బండ్లగూడలోని సన్ సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన అల్లకాస్ షాపింగ్ మాల్‌ను ఓజీ సినిమా ఫేమ్ ప్రియాంక మోహన్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేయగా ప్రియాంక మోహన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్, ప్రియాంక మోహన్ మాట్లాడుతూ.. ఈ కొత్త షాపింగ్ మాల్ బండ్లగూడ తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. షాపింగ్ అనుభవాన్ని మరింత సులభతరం చేస్తుందని తెలిపారు. అల్లకాస్ మాల్‌లో రూ.500 నుండి రూ.50,000 వరకు అన్ని రకాల దుస్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందించడం తమ లక్ష్యమని నిర్వాహకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అల్లకాస్ షాపింగ్ మాల్ లో అన్ని రకాల వస్త్రాలు, దుస్తులు, ఒకేచోట అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీ బాలత్రిపుర సుందరిగా మహిషాసుర మర్ధిని అమ్మవారు

**అడవిదేవులపల్లి, విశాలభారతి.**



దేవి శరణ. నవరాత్రి సందర్భంగా. అడవిదేవులపల్లి గ్రామంలో వేచి ఉన్నటువంటి శ్రీ మహిషాసుర మర్ధిని. అమ్మవారు మొదటిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరిగా. భక్తులకి అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు స్వీకరించారు.



# బిఎంఆర్ కాలనీల్లోకి వర్షం నీరు

## రోడ్డు ఎక్కిన కలని వాసులు,మూడు గంటలు ట్రాఫిక్ జామ్

**కీసర,విశాలభారతి :**

నాగారం మున్సిపాలిటీ బిఎంఆర్ కాలనీ వాసులు సోమవారం రోడ్డుపై బయటయించి ధర్నా చేపట్టారు.ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి నాగారం మున్సిపాలిటీలో పాలు కాలనీలు నీట మునిగాయి.రాత్రి కురిసిన వర్షానికి ఉదయం అయిన వరద తగ్గకపోవడంతో కాలనీవాసులు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి నాగారం కీసర ప్రధాన కూడలిపై ధర్నా చేపట్టడంతో మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది.విషయం తెలుసుకున్న కీసర పోలీసులు అలాగే ట్రాఫిక్ పోలీసులు వచ్చి కాలనీవాసులకు సర్ది చెప్పి అక్కడి నుండి పంపి ట్రాఫిక్ క్లియర్ చేశారు.గత పాలకులు భూగర్భ మురికి కాలువ చేపట్టడంలో విఫలం అయ్యారు అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన కూడలి మీదుగా వచ్చే వరదను మెయిన్ రోడ్డు వెంట తీసుకెళ్ల కుండా కాలనిలో నుండి తీసుకెళ్లడనికి 80 కోట్ల రూపాయల ఎస్టిమేట్ వేశారు.అదే మెయిన్ రోడ్డు వెంట కాలువ తీసుకెళ్తే కేవలం 20 కోట్లతో పని పూర్తి అవుతుంది అని తెలిపారు.



# చేనేత రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

## చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు

**మునుగోడు, విశాలభారతి:**

మండల కేంద్రంలోని చేనేత కార్మికుల సోమవారం రోజున సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు సైదులు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, చేనేత రుణమాఫీ గత సంవత్సరం ఆగస్టు 7 వ తేదీన ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది. సంవత్సరం గడిచిన ఏ ఒక్క కార్మికునికి రుణ మాఫీ కాలేదు, ప్రభుత్వం వెంటనే కార్మికుల అకౌంట్లలో రుణ మాఫీ డబ్బులు జమచేయాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నాము. చేనేత వృత్తి నడవక అప్పుల పాలై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చేనేత భరోసా కార్మికునికి 18వేలు అనుబంధ కార్మికునికి 6 వేల భరోసా పతకాన్ని అమలు చేయాలని కోరుతున్నారు,ఈ కార్యక్రమంలో. చేనేత కార్మిక సంఘం మండల, కార్యదర్శి సింగం శివయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల అశోక్, పట్టణ అధ్యక్షుడు చిలుకూరు మధు, కార్యదర్శి కర్నాటి రాజు,పలివెల కార్మిక సంఘం కార్యదర్శి చెరుపల్లి రాము,మాజీ అధ్యక్షులు సింగం గిరి, సింగం వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణ

**మరిపెడ, విశాలభారతి:**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో దివంగత ప్రజానాయకుడు, స్నేహయూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణ ఈనెల 23వ తేదీన ఘనంగా జరగనుంది. ఎన్‌హెచ్%-%365 జాతీయ రహదారి పక్కన ఉన్న ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో ఈ మహోత్సవాన్ని కుటుంబ సభ్యులు, అభిమానులు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. కుటుంబ పెద్దదిక్కు, మాజీయంపి ఆర్. సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విగ్రహావిష్కరణ చేయనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయి కాంగ్రెస్ నేతలతో పాటు వివిధ రాజకీయ పక్షాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అనేక మంది అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొనే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. నూకల నరేష్ రెడ్డి ప్రజా సేవలో చెరగని ముద్ర వేశారు. రైతుల సమస్యలకు అండగా, పేదలకు భరోసాగా, యువతకు దారిదీపంగా నిలిచారని అభిమానులు గుర్తుచేసుకుంటున్నారు. ఆయన స్మృతిని చిరస్థాయిగా నిలుపుకునేందుకు విగ్రహావిష్కరణ ద్వారా కొత్త తరాలకు స్ఫూర్తిని అందించాలని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, స్నేహయూత్ అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు నూకల అభినవ్ రెడ్డి మాట్లాడుతూ - “నాన్నగారి ఆలోచనలతో, చూపిన దారిలోనే నేను నడుస్తాను. నా శక్తి మేరకు ప్రజలకు సేవ చేస్తాను. ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేసి ఆశీర్వదించాలి” అని ప్రజలను ఆహ్వానించారు.





# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా సంకేపల్లి విఠల్ రెడ్డి

## కార్యదర్శిగా బన్వరి నర్సయ్య

**తిరుమలగిరి, విశాలభారతి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులుగా సంకేపల్లి విఠల్ రెడ్డి, కార్యదర్శిగా బన్వరి నర్సయ్య, కోశాధికారిగా చిత్తలూరి పుల్లయ్య, అసోషియేట్ అధ్యక్షులుగా చెట్టిపల్లి మల్లయ్య, ఉపాధ్యక్షులుగా సంకేపల్లి సత్తిరెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఉప్పల పద్మమ్మ, జాయింట్ సెక్రెటరీగా కూటికంటి కొమిరెల్లి , ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కున్సోతు రాములు, పబ్లిసిటీ సెక్రెటరీగా కేసిడి రామిరెడ్డి , జిల్లా కౌన్సిలర్లుగా కందుకూరి కృష్ణమాచారి, విశాఖ విద్యాసాగర్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో 2025-28 కాలానికి కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, జిల్లా ఎన్నికల అధికారి నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి సమక్షంలో జరిగినది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు విఠల్ రెడ్డి, నర్సయ్య మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు మండల శాఖ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.




# రైతాంగానికి పంట రుణమాఫీ లేదా

**తొర్రూరు, విశాలభారతి:**

రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రెండు లక్షల పంట రుణమాఫీ ఇంతవరకు రైతాంగానికి పూర్తిగా జరగలేదు కానీ బ్యాంకులు సుబ్బరామిరెడ్డి మాజీ పార్లమెంటు సభ్యులకు మాత్రం ఐదు వేల 700 కోట్ల రుణమాఫీ వెంటనే జరిగిపోయింది దీనివల్ల దేశాల్లో ప్రజలకు తిండి పెట్టే రైతాంగం వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యం అయిన రైతాంగాన్ని మాత్రం ఆదుకొని ఈ ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల శ్రీమంతులకు మాత్రం రుణమాఫీ పేరు మీద పేద మధ్యతరగతి ప్రజలు దాచుకున్న డబ్బును మాత్రం రుణమాఫీ ఇచ్చి హక్కు వీళ్ళకు ఎవరిచ్చారు సుబ్బరామిరెడ్డి ఆస్తులు తాకట్టు పెట్టిన అతని ఆస్తులను జప్తు చేయకుండా ఆస్తులను వేలంపాట వేయకుండా ఐదు వేల 700 కోట్ల రూపాయలు ఇంత పెద్ద మొత్తాన్ని ఏ విధంగా మాఫీ చేయడం జరిగిందో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరియు బ్యాంకుల కూడా జవాబు చెప్పవలసిన పరిస్థితి చెప్పవలసి ఉన్నది. ఈ ప్రభుత్వాల మీద ఎంతో నమ్మకం తోటి ఓట్లు వేసి గెలిపించిన ప్రభుత్వాలు వేద మధ్యతరగతి కుటుంబాలకు సహాయం చేయకుండా కోటీశ్వరులకు మాత్రమే సాయం చేసే పద్ధతిని ఇప్పటికైనా మానుకోవాలని రైతాంగాన్ని వ్యవసారంగాన్ని ఆదుకోవటం కోసం రైతులకు పంట రుణమాఫీ అని రెండు లక్షల వరకు సంపూర్ణంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మాజీ అధ్యక్షులు తమ్మెర విశ్వేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఈ రోజున ఎస్బిఐ స్థానిక బ్రాంచ్ ముందర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్,అమ్మాపురం శాఖ కార్యదర్శి బూరుగు యాదగిరి, కంఠయపాలెం కార్యదర్శి శ్యాంసుందర్ తొర్రూరు గ్రామ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న , గిరిజన సమాఖ్య నాయకులు అజ్మీర వీరన్న తదితరులు పాల్గొన్నారు.


# యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**తొర్రూరు, విశాలభారతి:**



మేరా యువ భారత్ వరంగల్ ఉమ్మడి జిల్లాలు యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేరా భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరా యువ భారత్ మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు సుమారు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తి గల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను యువజన సంఘాల ప్రతులను తీసుకొని హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో మేరా యువ భారత్ కార్యాలయంలో ఈనెల 27 లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. వివరాలకు 0870- 2958776 కు సంప్రదించాలని కోరారు.



# పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న చిలుక మధుసూదన్ రెడ్డి దంపతులు

**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:**

శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో డ్రీమ్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు శ్రీబాలత్రిపుర సుందర దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి లాస్య రెడ్డి దంపతులు పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "అమ్మవారి కృప కటాక్షం ఎల్లప్పుడూ పట్నం ప్రజలపై ఉండాలని, రైతులు సంతోషంగా ఉండాలని" ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెబి వెంకట్ రెడ్డి-దీపిక రెడ్డి దంపతులు, నిర్వాహకులు గుత్తా రాజశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు గౌడ్, బాలకృష్ణ, శ్రీకాంత్, కరుణాకర్, జగదీశ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


విశాల భారతి

తెలుగు దిన పత్రిక

మంగళవారం
23.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com




## ట్రిపుల్ ఆర్‌పై స్పష్టత ఇవ్వండి

### లేకుంటు ప్రతిఘటన తప్పదు: సిపిఎం

**హైదరాబాద్:** రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు, నిర్వాసితులకు పరిహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామసభలు నిర్వహించకుండా, భూసేకరణలో స్పష్టతలేకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నిస్తే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ కోసం 100 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మించాలని హెచ్‌ఎండీఏ మొదట నోటిఫికేషన్ ఇచ్చిందని, దాన్ని మార్చి రెండోసారి, మళ్లీ మూడోసారి అలైన్‌మెంట్‌ను విడుదల చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నట్టు- జాన్‌వెస్లీ తెలిపారు.

# నీట మునిగిన ప్రాంతాలను పరిశీలన

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

నిన్న నగరంలో కురిసిన భారీ వర్షాల కారణంగా హయత్ నగర్ డివిజన్‌లోని బంజారా కాలనీ పూర్తిగా నీటమునిగింది. ఈ నేపథ్యంలో సోమవారం ఎల్‌బీ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే రోజుల్లో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, కాబట్టి హయత్ నగర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. అలాగే, వర్షాలు పడినప్పుడల్లా హయత్ నగర్‌లోని లోతట్టు ప్రాంతాలు బియన్ రెడ్డి, వనస్థలిపురం, ఇంజాపూర్ చెరువుల వరద నీటితో ముంపుకు గురవుతున్నాయని, ఇకపై ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా వరద నీటిని మరలించే చర్యలు



తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, విద్యుత్ స్తంభాలు, వరద నీటి ప్రవాహాలు, భూగర్భ డ్రైనేజ్ మాన్‌హోల్స్ వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం కురుస్తున్న సమయంలో ఇళ్లనుంచి బయటకు రాకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్న వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. దామోదర్, హయత్ నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్,నాయకులు జంజ్య నాయక్, వస్పరి వెంకటేష్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, బాలు నాయక్, అఖిల్‌తో పాటు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.





# ప్రతి సమస్యను పరిష్కరించాలి

**సికింద్రాబాద్, విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి అదం సంతోష్ కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం ఆయన మెట్టుగూడ డివిజన్ హామల్ బస్తీలో స్థానిక ప్రజలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తాగునీటి కొరత, డ్రైనేజ్ సమస్యలు, బస్తీ అభివృద్ధి, రోడ్ల పరిస్థితి, పాఠశాలలు మరియు ఆరోగ్య సదుపాయాలపై స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తాను. బస్తీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో కృషి చేస్తుంది, అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రంగా రెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలోని పసుమముల గ్రామం శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీ ప్రాంగణం పూల పరిమళాలతో, సాంప్రదాయ కీర్తనలతో సందడిగా మారింది. మహిళలు రంగురంగుల చీరలు ధరించి, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఉంచి, గుండ్రంగా తిరుగుతూ పాటలతో ఆడిపాడారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు సోమయ్య, వైస్ ప్రెసిడెంట్ చైతన్య, జనరల్ సెక్రెటరీ యాఖుబ్ పాషా, ట్రెజరర్ అరవింద్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, కల్చరల్ సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్, కాలనీ మెంబర్స్ పి రామకృష్ణ, వెంకటరమణ తో పాటు శ్రీనగర్ కాలని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**తొర్రూరు, విశాలభారతి:**

మేరా యువ భారత్ వరంగల్ ఉమ్మడి జిల్లాలు యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేరా భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరా యువ భారత్ మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు సుమారు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తి గల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను యువజన సంఘాల ప్రతులను తీసుకొని హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో మేరా యువ భారత్ కార్యాలయంలో ఈనెల 27 లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. వివరాలకు 0870- 2958776 కు సంప్రదించాలని కోరారు.

## సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం





**తొర్రూరు, విశాలభారతి:**

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వడ్లకొండ కుమారస్వామి అన్నారు. 3వరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల తొర్రూరు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రంగా కడిగారు. పలు విధులలో ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు వర్షపు కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను పరిశుభ్రత గురించి వాటర్ క్యాన్లను వాటర్ బాటిల్ లను వాటర్ నిలువచేసే డ్రంబులను గోలములను ఎప్పటికప్పుడు పరిశుభ్రము చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను కుమార్ అభినందించారు. ఈ కార్య క్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ,గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆంజనేయులు, వాలంటీర్స్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్

**విశాఖపట్టణం:** సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్ని అయినా చేయవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 28వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రముఖ సంస్థల సహకారంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు- చేస్తున్నాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నాం అని చంద్రబాబు తెలిపారు. సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని మోదీ వచ్చారు. ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన అవసరముందన్నారు. ఇవాళ ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ఐటీ రంగంలో భారతీయులకు చాలా నైపుణ్యం ఉంది. నాలెడ్జ్ ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్‌కు మేలు జరిగింది. తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారింది. ఇవాళ ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే ఉన్నారు.



# క్యాటరింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.

### జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్

**మునుగోడు, విశాలభారతి:**

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరైన సమయంలో క్యాటరింగ్ సేవలు అందిస్తున్నామని. క్యాటరింగ్ బిల్లులు మాత్రం ఆరు నెలలుగా చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందుల గురి చేస్తుందని క్యాటరింగ్ అసోసియేషన్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్ విమర్శించారు, సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2024 2025 విద్యా సంవత్సరం సంబంధించిన అప్పటి రేట్లకు అనుగుణంగా టెండర్లు దక్కించుకున్నారు, గత ఆగస్టు నెలలో కామన్ టైం టేబుల్ తీసుకొచ్చి విద్యార్థులకు ఉదయం ఏడు గంటలకే టిఫిన్ అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, ప్రభుత్వం ఆదేశాల మేరకు అనుగుణంగా క్యాటరింగ్ వాళ్లందరం తెల్లవారుజామున మూడు గంటలకే ఎంతో కష్టపడి విద్యార్థులకు ఉదయం 7 గంటలకే టిఫిన్ అందిస్తున్నాం. అదేవిధంగా ఈ ప్రభుత్వం నవంబర్ లో విద్యార్థులకు 40% డైట్ చార్జీలు మాత్రం పెంచింది దానికి అనుగుణంగా క్యాటరింగ్ వాళ్లకు మాత్రం అదనపు చార్జీలు పెంచకపోవడంతో నానా అవస్థలకు గురవుతు న్నామని అన్నారు. ఇలాగే మరి కొంతకాలం క్యాటరింగ్ వాళ్ళని ఇబ్బందులకు గురి చేస్తే ఆత్మహత్యలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. 2025-2026 విద్యా సంవత్సరంకు ప్రతి విద్యార్థికి 12 రూపాయలు మినిమం చార్జీలు క్యాట్రింగ్ వాళ్లకు చెల్లించాలని పెండింగ్ లో ఉన్న ఆరు నెలల బిల్లును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో దసరా సెల వులు తర్వాత స్కూల్ రీఓపెనింగ్ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా క్యాటరింగ్ వాళ్లంతా బంద్ చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు.

# కెసిఆర్ కృషితోనే చెరువులకు జలకళ

**తొర్రూరు-విశాలభారతి:**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ దూరదృష్టితో కాలువలను పునరుద్ధరించడంతో చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కర్నే సోమయ్య పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో తొర్రూరు పెద్ద చెరువు మత్తడి పోయడంతో రైతులు ఆనందోత్సవాలతో మత్తడి వద్ద గంగమ్మ తల్లికి పసుపు,కుంకుమ, పువ్వులు,చీర,చాట లను సమర్పించి పూజలు చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా వర్షాలకు సంబంధం లేకుండా చెరువులు నిండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు వర్షాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు ఎరువులు,యూరియా లాంటి సదుపాయాలు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షంతో చెరువులన్నీ ఉప్పొంగే పరిస్థితి రావడంతో రైతాంగం హర్షణ వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్, బిఆర్ఎస్ నాయకులు కుర్ర శ్రీనివాస్,ధరావత్ జైసింగ్ నాయక్, కర్నే నాగరాజు,ప్రదీప్ రెడ్డి, రాయిశెట్టి వెంకన్న,పేర్ల జంపన్న, మంగళపల్లి అశయ్య, రాయిశెట్టి ఉపేందర్, కొలుపుల ఉప్పలయ్య, ఇండ్ల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

